వలచి వలపించుకున్న వనిత
పరిస్థితుల ప్రాబల్యానికి తలవొగ్గి మరొకరి
జీవన భాగస్వామిని ఐపోయింది.
స్మృతుల చితిలో దహించుకుపోయే ప్రియుని
అంతిమకోర్కె - బహుచిత్రమైంది !

★

'జీవన్ బాబు'

# ప్రేమ దీపం

చంచలా....

నా ఉత్తరంతో నిన్ను నేను కలవర పరచ దలుచుకోలేదు. ఆశయాలకు-అనుభవాలకు నిన్ను మళ్ళీ ఎరచేసుకోను. జీవితం నిరాశ. నిస్పృహతో కృంగిపోయినా. మమతలు - మమకారాలు చెల్లాచెదరైపోయినా కలతపడిన నా హృదయం రగిలినా అందుకు నిన్ను బాధ్యురాలనుచేయను. నీకూ - నాకు మధ్య గాఢంగా అనురాగాలు పెనవేసుకున్నాయ్ ! ఇది వెనుకటి మాట కావచ్చు. అయినా ఇప్పటికీ నీ గుండెమీద చేయి వేసుకొని "లేదు" అని చెప్పగలవా....

లేదు.... చెప్పలేవు నేను ఆశించినది యేదీ నాకు దక్కలేదు. అందుకు నేను బాధ పడటంలేదు. కాని నువ్వన్న మాటలు నా

గుండెల్లో గాయాన్ని చేసేయి . ఉన్మత్తుడిలా బ్రతుకుతున్నాను.

వయసు దాచుకోక.... మమతల్ని పెంచుకొని....... ఎన్నాళ్ళో క్షణంగా గడిపాం. అయినా నువ్వు నన్ను అర్థం చేసుకోలేక పోయావు.

అవును !

అర్థంచేసుకోగలశక్తి నీలోలేదు ఉంటే త్వరపడి ఈ నిర్ణయానికి వచ్చేదానివి కాదు. నాకాసమ్మరం ఉంది గౌరవం ఉంది.

అందుకే నువ్వన్నమాటలు నా గుండెల్ని పిండిచేస్తున్నా మౌనంగా మమకారాలను చంపుకుంటూ ఉండిపోగలుగుతున్నాను.

"ఎందుకంటావ్ ?"

జీవితంలో నేను ఆశించబోయేది యేమీ లేదు ఇనుక !

ఆశించింది అందుతుందనే నమ్మకం దిగజారి పోయింది.

నువ్వు నన్ను చూడటానికి అసహ్యించుకున్నా నేను నిన్ను చూసాను ! ఎక్కడో తెలుసా ? రైల్వేస్టేషన్‌లో చివరిసారిగా ! నా చివరి కోర్కె ఫలించేదేమోనని ! లేదు ! అందుకే గతాన్ని నెమరువేసుకోవటంతప్ప గత్యంతరం కనిపించలేదు.

యేమిటా కోర్కె - కలవర పడ్తున్నావ్ కదూ ?

చెప్తాను.

నాలో గూడు కట్టుకున్న వ్యధనంతా నీ ముందుంచుతాను.

గుర్తుందా ?

వంచకుడివి ... మోసగాడివి ఆడది మగవాడిచేతుల్లో కీలుబొమ్మను కున్నావ్ ! ఆడించావ్.. అనుభవించావ్.... ముఖం తప్పించావు.... సిగ్గులేదు ! అని.

నీ దృష్టిలో ఈ నాడూ వంచకుడిగానే ఉండవచ్చు

కాని ... జీవిత వలయాలలో చిక్కుకొని మోసగాడ్నయ్యాను.

స్త్రీ మగవాడిచేతుల్లో కీలుబొమ్మని ఎలా అనుకుంటాను.

స్త్రీ శక్తి స్వరూపిణి.... స్త్రీతో చెలగాటం నిప్పుతో చెలగాటం అని తెలుసు—

ఆడించావ్ !

ఆ ఉద్దేశం లేదు.

అనుభవించావ్... ! వయసు యౌవ్వనం ప్రేమ యేకీభవించాయ్.

అందుకు దోహదం చేసింది నువ్వు

ముఖం తప్పించాలని ప్రయత్నించ లేదు. పరిస్థితులు అనుకూలించక ఆరోజు రాలేక పోయాను

ఫలితంగా వివాహం చేసుకున్నావ్!

అనుభవాలు ఆశయాలకు సంకెళ్ళు వేస్తాయని ఎలా అనుకోను?

అందుకే కాలగమనంలో అన్నీ కలిసిపోయాయి. కలం పాళీ చిట్లిందా హృదయంలో వ్యధ గూడుకట్టుకుపోయింది! మళ్ళీ యేమో !

శెలవ్, శ్రీనివాస్.

శ్రీనివాసట.... శ్రీనివాస్.... ఎవడీ శ్రీనివాస్ పిచ్చికుక్క.... యేమిటిది... పరువు - మర్యాద కలవాడేనా?.... చిలాకా గోరింకలా కాలం గడుపుతున్న మా దంపతుల్ని చూడలేక.... వెధవ పన్నిన పన్నాగం! ఉద్రేకంగా ఉత్తరం నలుపుతూ అన్నాడు కిరుణాకర్.

నిజం ఎంత?

అమాయకంగా .. తన గుండెలకు తల ఆనించి నిదురపోయే చంచల.... ప్రేమగా

(తరువాయి 28వ పేజీలో)

## ప్రేమదీపం

( 14వ పేజీ తరువాయి )

లాలిస్తూ పరస్పరం పెనవేసుకు పోయే చంచల.... ఇలా తనకు అన్యాయం చెయ్యటానికి సాహసిస్తుందా? లేదు ... కాదు.... మోసం!

ఆలోచనలు స్తంభిస్తున్నాయి.

ఉద్రేకంగా అరుస్తోంది మనసు.

ఉద్రిక్తంగా పరుగులేస్తోంది పేదిరక్తం!

క్షణం కవరుపైన ఫ్రమ్ అడ్రస్ చూసాడు. మరుక్షణంలో ఇంటికి తాళం వేసి స్టేషన్ వైపు నడిచాడు కరుణాకర్.

* * *

అవును! నిన్ను ఎలా మరచిపోగలను? దీర్ఘంగా ఆలోచిస్తున్న చంచల మనసులో తలెత్తిన ప్రశ్న.

దూరంగా కొండలు ఎలా మరచిపోగలవు అని ప్రశ్నిస్తున్నట్లుగా ఉన్నాయి. మనసు గతాన్ని త్రవ్వడం మొదలుపెట్టింది.

అందుకు అవకాశం ఇవ్వకుండా మనసు నెటో మరల్చింది.

తను మొన్ననే వచ్చి వెళ్ళింది.

ఇంతలో మళ్ళీకబురు "ఫాదర్ సీరియస్" అని. ఈ సారి కనీసం శ్రీనివాస్ ఎలా వున్నాడో చూడాలి.

అవును చూడాలి అన్నట్లుగా ఒక్క కుదుపుతో ఆగిపోయింది రైలు.

* * *

కరుణాకర్‌ని చూసి కంగారుపడిందిచంచల.

రావటానికి తీరికలేదన్నాడు ఎందుకువచ్చి వట్లు! అని.

కాలక్షేపంలో కాలంకరిగిపోయాక కరుణాకర్ చంచలని పిలిచేడు—

ఏమిటి? మామూలు ధోరణిలోనే అడిగింది చంచల.

ఇదిమాడు! కరుణాకర్ శ్రీనివాస్ వ్రాసిన ఉత్తరం యిచ్చేడు.

—అందుకొని చూసింది. చేతులు వణుకుతున్నాయి ... ...స్పృహ తప్పుతున్నట్లని పించింది... కళ్ళవెంట నీరు తిరిగింది.

పిచ్చి! యేడుస్తున్నావా! నీమీద నాకు నమ్మకం ఉంది. అందుకే వాడ్ని చితక తన్ని వచ్చాను! అన్నాడు దగ్గరకు తీసుకుంటూ—

వేగంగా కొట్టుకున్నాయి గుండెలు.

క్షణం నిలబడలేకపోయింది అక్కడ.

విడిపించుకొని పోబోయింది.

అతను లేడు! అన్నాడు కరుణాకర్

మరి! ప్రశ్నార్థకంగా చూసింది.

వెళ్ళిపోయాడు!

"..."

క్షమించు!

— మీరే నన్ను క్షమించాలి!

మళ్ళీ దగ్గరకు తీసుకున్నాడు.

గదిలో కొడిగట్టిన దీపపువత్తి రాలిపోయింది.

* * *

చూడు! కరుణాకర్ చంచల చేతిలోపేదో వుంచేడు.

క్షమార్హుడ్ని. కథ అడ్డం తిరిగింది. అందుకు విచారించటం లేదు క్షమించగల ఓర్పుండి అర్థంచేసుకోగలిగితేచాలు. నే వెళ్ళిపోతున్నాను. బహుశ ప్రపంచానికి దూరంగా కావచ్చు. నా హృదయంలో ఎన్నాళ్ళనుండో కొట్టుకులాడుతుందో కోర్కె. యేమిదో తెలుసు? నిన్ను గర్భవతిగా చూడాలని! కరుణాకర్ పైపు మూగచూపు చూసింది చంచల!

* * *